# Part – II
# TELUGU
# Paper – I
## (Second Language)

1735340

Time : 3 Hours | Max. M

గమనిక : ప్రశ్న పత్రము ప్రకారము సమాధానాలు వరుస క్రమంలో రాయాలి.

**I. ఈ క్రింది పద్యాలలో ఒక దానికి పాద భంగము లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి.**

1) జనులు నుతింపఁగా సుకృత సంపదఁజేసి............ సూరి సుతుండగు నీకు నర్హమై

2) ఎన్నోయేండ్లు గతించి పోయినవి గానీ................ నిక్కంబిందు పాషాణముల్

**II. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి.**

1) తిన్నడు శివుణ్ణి తన ఊరికి రమ్మని పిలిచిన తీరును తెల్పండి.

2) వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్న పూర్వపు 'తెలుగోడి' వైభవాన్ని వివరించండి.

**III. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి.**

1) హాస్యం అంటే ఏమిటో తెలిపి సోదాహరణంగా వివరించండి.

2) 'కలవారి కోడలు కలికి కామాక్షి' లోని గ్రామీణ సంస్కృతిని వివరించండి.

**IV. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1) 'అంపకం' ఆధారంగా తండ్రి కూతుళ్ళ అనుబంధాన్ని వివరించండి.

2) 'ఊతకర్ర' కథ ఆధారంగా వృద్ధాప్యంలో ఎదురయ్యే కష్టాలను వివరించండి.

3) 'రేఖపాత్ర' ఆలోచనా విధానాన్ని విశ్లేషించండి.

4) 'దహేజ్' కథలోని వివాహ సంప్రదాయాన్ని వివరించండి.

**V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి.**

1) దీనికిట్టి దురవస్థ వాటిల్లె నీక్య చరిత

2) ఓడగట్టిన దూలంబై లంకెనుండ జేసితి

3) అధికార ముద్రిక లంతరించె

4) సవతి బిడ్డల పోరు మనకేల.

**VI. ఈ క్రింది పద్యభాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **(2×3=6)**

1) సహదేవుడెట్టివాడు.

2) తిన్నడు తెలిపిన పండ్ల రకాలను పేర్కొనండి.

3) శ్మశానంలోని అభేద భావాన్ని తెలపండి.

4) ఐకమత్యాన్ని ఏ విధంగా సాధించాలని వేములపల్లి కోరారు.

**VII. ఈ క్రింది గద్యభాగం ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి.** **(2×3=6)**

1) అపహాస్యం గురించి సంక్షిప్తంగా వివరించండి.

2) కందుకూరి సంస్కరణలను పేర్కొనండి.

3) ద్విపద ప్రక్రియ ప్రాశస్త్యాన్ని గురించి తెలియజేయండి.

4) మాటతీరు అంటే ఏమిటో వివరించండి.

**VIII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. (పాఠ్యాంశ కవులు/రచయితలు)** **(2×3=6)**

1) ధూర్జటి కవి గురించిన విశేషాలేమిటి ?

2) వేములపల్లి శ్రీకృష్ణ సాహిత్య, రాజకీయ జీవితాన్ని సంగ్రహంగా రాయండి.

3) మల్లాది సుబ్బమ్మ సామాజిక సేవను వివరించండి.

4) యార్లగడ్డ బాలగంగాధర రావు గురించిన విశేషాలేమిటి ?

**IX. ఈ క్రింది వానిలో ఒకదానికి లేఖ రాయండి.** **(1×5=5)**

1) ఇంటర్ పరీక్షల సమయంలో విద్యుత్ కోత నివారణ కోరుతూ సంబంధిత అధికారికి లేఖ రాయండి.

2) బదిలీ పత్రం (టి.సి) గురించి విజ్ఞప్తి చేస్తూ కళాశాల ప్రధానాచార్యునికి లేఖ రాయండి.

**X. ఈ క్రింది పదాలలో నాల్గింటిని విడదీసి, సంధి పేరు, సూత్రం రాయండి.** **(4×3=12)**

1) అమరేంద్రుడు

2) అత్యంత

3) బలివెట్టి

4) ఆత్మైక

5) కవీంద్రుడు

6) కదలించియాడు

7) తోడబుట్టిన

8) గతమెంతో

**XI. ఈ క్రింది పదాలలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి.** **(4×2=8)**

1) సిద్ధసాధ్యులు
2) ధైర్యలత
3) నలుదిక్కులు
4) వేటకుక్కలు
5) అభాగ్యము
6) నల్లపూసలు
7) తుంగభద్రానది
8) కార్యశూరులు.

**XII. ఈ క్రింది పదాలలో ఐదింటికి పద దోషాలను సవరించి, సరైన రూపాలను రాయండి.** **(5×1=5)**

1) వూరు
2) ఇనాయక
3) బాష
4) ప్రబందం
5) భాధ
6) సివుడు
7) క్రుష్ణుడు
8) ధృతం
9) సనివారం
10) క్రూరుడు.

**XIII. ఈ క్రింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి.** **(5×1=**

1) Sardar Vallabhai Patel is the first Home-Minister of India.
2) The train had left-before I reached the station.
3) Honesty is the best policy.
4) The Peacock is our National bird.
5) Dams are built to reserve water.

**XIV. ఈ క్రింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** **(5×1=5)**

ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని ప్రగాఢంగా నమ్మిన మహిళ సావిత్రిబాయి పూలే. ఈమె సామాజికంగా వెనుకబడిన వర్ణాల, నిమ్న వర్ణాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావ్ పూలే భార్య, భర్తతో కలిసి ఈమె 1848 జనవరి 1 న పూనేలో దేశంలోనే మొదటిసారిగా బాలికల పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. శూద్రుల, దళితుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. ఈమె మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831, జనవరి 3 న జన్మించారు. సావిత్రీబాయి 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా' ప్రకటించింది.

**ప్రశ్నలు :**

1) సావిత్రిభాయి పూలే ఎప్పుడు జన్మించారు ?
2) సావిత్రిభాయి పూలే భర్తపేరేమిటి ?
3) సావిత్రిభాయి పూలే జన్మదిన ప్రత్యేకత ఏమిటి ?
4) మన దేశంలో మొదటి బాలికల పాఠశాల ఎప్పుడు ప్రారంభమైంది ?
5) స్త్రీ విముక్తి ఎలా సాధ్యపడుతుందని సావిత్రిభాయి పూలే భావించారు ?

**XV. ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద/ ఏక వాక్య సమాధానాలు రాయండి. (పద్యభాగం నుండి)** **(5×1**

1) బక విరోధి ఎవరు ?
2) త్రివిష్టపం అంటే ఏమిటి ?
3) కాళము అంటే ఏమిటి ?
4) ఈశ్వరుని మూడవ కంటికి దగ్ధమయింది ఎవరు ?
5) జాషువా జన్మ స్థలమేది ?
6) అస్పృశ్యత సంచరించుటకు తావులేని స్థలమేది ?
7) వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్న అమరకవి ఎవరు ?
8) 'చేయెత్తి జైకొట్టు తెలుగోడా' గేయం ఏ చిత్రంలో ఉంది ?

**XVI. ఈ క్రింది ప్రశ్నలలో ఐదింటికి ఏక పద/ ఏక వాక్య సమాధానాలు రాయండి. (గద్యభాగం నుండి)** **(5×**

1) సప్త సముద్రాలను ఆపోశన పట్టిందెవరు ?
2) నారదుని వీణ పేరు ఏమిటి ?
3) కందుకూరిని గద్య తిక్కన అని ఎవరు శ్లాఘించారు ?
4) కందుకూరి స్థాపించిన ఒక పత్రిక పేరు తెల్పండి.
5) కలవారంటే అర్థం ఏమిటి ?
6) దేశి కవితకు ఒరవడి దిద్దింది ఎవరు ?
7) మొత్తం లోకాలు ఎన్ని ?
8) చేమకూర వేంకటకవి రచించిన కావ్యం ఏది ?